RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | గురువారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 80 | ఫిబ్రవరి 13, 2025 | వెల : రూ.3-00

www.vedhanews.in

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యల పరిష్కారమే మా ఎజెండా..ఇంత కాలం మేము ప్రచురించిన కథనాలే అందుకు ఉదాహరణ.. నిజమైన, నిఖార్సైన జర్నలిజానికి వేదికగా నిలుస్తున్న 'వేద న్యూస్' తెలుగు దినపత్రికలో నిజాలు రాసి నిఖార్సైన జర్నలిస్టుగా రాణించాలనుకునే వారికి ఇదే మా ఆహ్వానం..

9701923260, 9701920379





# మహిళా కండక్టర్లు మర మనుషులా!

- సుమారు 16 గంటలు పని చేయిస్తున్న యాజమాన్యం!
- ఉదయం 5:30 నుంచి రాత్రి 11:30 గంటల వరకు డ్యూటీ!
- 40 మంది కెపాసిటీ ఉన్న ఆర్టీసీ బస్సుల్లో 90 మంది ప్రయాణికులా?
- ఓవర్ లోడ్‌పై చర్యలుండవా?..
- ప్రజల భద్రతపై కండక్టర్, డ్రైవర్లకు ఒత్తిడి?

**వేద న్యూస్, హన్మకొండ చౌరస్తా :**

టీజీఎస్ఆర్టీసీలో ఉద్యోగులుగా పనిచేస్తున్న మహిళా కండక్టర్ల విధులు మరమనుషలలా మారిపోయాయని కొం దరు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం ఉదయం 5:30 నుంచి రాత్రి 11:30 గంటల వరకు తాము డ్యూటీ చేయాల్సి వస్తోందని వారు వాపోతున్నారు.! డ్యూటీ అనంతరం క్యాష్ సబ్మిషన్ చేసే సరికి రాత్రి 12 అవుతోందని, ఆ సమయంలో ఇంటికి చేరేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోందని వెల్లడిస్తున్నారు. సుమారు 16 గంటల పాటు వారు డ్యూటీ చేయడం చూస్తుంటే.. అసలు పనిగంటల విషయమై సంబంధిత శాఖకు పట్టింపు ఉండదా? ఉద్యోగ సంక్షేమంపై ఎవరూ పట్టించుకునే వారు లేరా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

### బస్సుల్లో ప్రయాణికుల ఓవర్ లోడ్‌పై చర్యలుండవా?..

'మహాలక్ష్మి' ఎఫెక్ట్‌తో బస్సుల్లో మహిళలు అధిక సంఖ్యలో ప్రయాణిస్తుండటంతో వారికి జీరో టికెట్ అందించడంతో పాటు కొత్తగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రిక్ చార్జింగ్ బస్సుల వల్ల సరికొత్త ఇబ్బందులు ఉద్యోగులకు వస్తున్నాయని తెలుస్తోంది. ప్రతి కండక్టర్, డ్రైవరు సుమారు వారానికి 80 గంటలు పనిచేస్తున్నట్టుగా తెలుస్తోంది. బస్సులో 40 మంది ప్రయాణికులు ప్రయాణించవలసి ఉండగా మహాలక్ష్మి(ఫ్రీ బస్ జర్నీ) పథకం వల్ల 90కి పైగా ప్రయాణికులు జర్నీ చేస్తున్నారు. దాంతో వారికి జీరో టికెట్ ఇవ్వడంతో పాటు బస్సు మెయింటేన్ చేయడం కండక్టర్, డ్రైవర్‌లకు కష్టతరంగా మారుతోంది. ఇంత మంది ప్రయాణికులు బస్సులో ఉన్నపుడు బస్సు ఓవర్ టేకింగ్, ఇరుకు దారిలో వెళ్తున్నపుడు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్స్‌కు అవకాశాలుంటాయని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు. బస్సుల సంఖ్య పెంపుతో పాటు నిర్ణీత ప్రయాణికుల విషయమై రవాణా శాఖ పరిమితి విధించాలని, ప్రజల భద్రత, సురక్షిత ప్రయాణం కోసం ఏర్పాటయిన 'ఆర్టీసీ'లో అసురక్షిత ప్రయాణం ఏర్పడి.. ప్రజల భద్రతకు ముప్పు పొంచి ఉన్నదని హెచ్చరిస్తున్నారు. ప్రైవేట్ వాహనాలపై ఓవర్ లోడ్ పేరుతో చర్యలు తీసుకునే రవాణా శాఖకు ఈ బస్సులు కనిపించడం లేదా? అనే ప్రశ్నకు సమాధానం ఆ శాఖ వారు చెప్పాల్సి ఉంటుంది.

### మహిళా కండక్టర్లకు సౌకర్యాల ముచ్చట పట్టదా?

ఎలక్ట్రిక్ బస్సుల్లో చార్జింగ్ పెట్టే సమయాన్ని, బస్టాండ్లలో ప్రయాణికుల కోసం వేచి ఉండే సమయాన్ని కార్మికుని పనిగంటలలో పరిగణించకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల కాలంలో టీజీఎస్ ఆర్టీసీలో

మిగతా 4వ పేజీలో..



## మానవత్వం చాటుకున్న డాక్టర్ నరేష్ కుమార్

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**

అనాథ బాలికకు ఉచిత ఆపరేషన్ నిర్వహించి మానవత్వం చాటుకున్న వరంగల్ ప్రముఖ వైద్యుడు డాక్టర్ వి.నరేష్ కుమార్. వివరాలలోకి వెళ్తే వరంగల్ జిల్లా తిమ్మాపూర్ ప్రాంతంలోని న్యూ లైఫ్ సొసైటీలో ఇంటర్మీడియట్ చదువుతున్న 16 సంవత్సరాల అనాథ బాలిక గత 3 సంవత్సరాలుగా మెడ వెనుక భాగంలో చిన్న కణతి ఏర్పడింది. క్రమేణా కణతి పరిమాణం పెరగడంతో పాటు గత కొన్ని రోజులుగా నొప్పి కూడా పెరగడంతో బాలిక పరిస్థితిని గమనించిన ఆశ్రమ నిర్వాహకురాలు రజని నగరంలోని ప్రైవేట్ హాస్పిటల్‌లో చూపించడంతో అక్కడ పరీక్షించిన వైద్యులు ఆపరేషన్ చేసి కణతి తొలగించాలని సుమారు ఖర్చు రూ.20వేలు ఖర్చు అవుతుందని తెలిపారు.దాంతో వరంగల్ ఫోర్ట్ రోడ్‌లోని శ్రీ శ్రీనివాస సన్ షైన్ హాస్పిటల్ నిర్వాహకులు డా వి.నరేష్ కుమార్‌ని సంప్రదించడంతో బాలిక ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఉచితంగా పరీక్షలు చేసి ఆపరేషన్ ఉచితంగా చేసి మానవత్వం చాటుకున్నారు.కాగా ఆపరేషన్ విజయవంతం కావడంతో ఒకరోజు అబ్జర్వేషన్‌లో ఉంచి బాలిక ఆరోగ్య పరిస్థితి కుదుట పడడంతో డిశ్చార్జ్ చేశామని, పరీక్ష నిమిత్తం కతిని ల్యాబ్ కు పంపినట్టు డావి.నరేష్ కుమార్ తెలిపారు.



2కె రన్‌ను ప్రారంభిస్తున్న పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే..



2కె రన్ లో ఉత్సాహంగా పాల్గొని యువతలో ఉత్తేజాన్ని నింపిన సీపీ, బల్దియా కమిషనర్

# డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలిద్దాం..

## భావితరాలకు మంచి భవిష్యత్తుని అందిద్దాం..

- టీఎస్ జేయూ ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత సమాజం కోసం 2కే రన్
- పాల్గొన్న జిల్లా అధికారులు
- నవ సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలి
- డ్రగ్స్ నిర్మూలనపై టీఎస్ జేయూ పోరాటం అభినందనీయం
- బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వేద న్యూస్, వరంగల్ జిల్లా :**

యువత గంజాయి లాంటి మత్తుపదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు నడుచుకోవాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు. సమాజంలో ప్రభుత్వం నిషేధించిన మాదక ద్రవ్యాలు సమూలంగా నిర్మూలించటంలో యువత, ప్రజలు పోలీసు వారికి సహకరించుటలో కీలక పాత్ర పోషించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. బుధవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జేయూ) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పోచమ్మ మైదాన్ జంక్షన్ నుంచి కాకతీయ మెడికల్ కళాశాల వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పోచమ్మ మైదాన్ జంక్షన్ నుండి కేఎంసి వరకు నిర్వహించిన 2కే రన్ లో అధికారులు ఉత్సాహంగా పాల్గొని యువతలో ఉత్తేజాన్ని నింపారు. ఈ సందర్భంగా టీఎస్ జేయూ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్,వరంగల్ జిల్లా అధ్యక్షులు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి మన రాష్ట్రంతో పాటు ప్రపంచాన్ని గడగడలాడిస్తోందని అన్నారు. మాదక ద్రవ్యాల బారిన పడి ఎన్నో కుటుంబాలు నాశనం అవుతున్నాయని పేర్కొన్నారు. డ్రగ్స్ మత్తులో విచక్షణ కోల్పోయి బాలికలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారని ఆవేదన




కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

మిగతా 4వ పేజీలో..

